

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 29 జూన్ 2024

## ఇటు శాఖల సమీక్షలు చేస్తూ.... అటు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...



*** అధికారులతో శాఖలవారీగా సమీక్షలు**

*** ప్రజల నుంచి స్వయంగా వినతుల స్వీకరణ**

*** బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాధాన్యత ఇస్తున్నారు. శుక్రవారం మంగళగిరి కేంద్ర కార్యాలయానికి సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారే రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి...

* ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు.
* ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది. 1986 నుంచి ఈ పోస్టులు భర్తీ చేయడం లేదని విన్నవించింది.
* ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోవడం వల్ల తన కుమార్తె సర్టిఫికెట్లతో పాటు ఆమె చదువుకోసం దాచిపెట్టిన డబ్బులు కాలిపోయాయని ముమ్మిడి మహేశ్వరి అనే మహిళ కన్నీరు పెట్టుకున్నారు. తమ కుమార్తె చదువులకి సాయం అందించాలని కోరారు.
* పలువురు దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరి దగ్గర నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024







# ఎమ్మెల్యేలకి ఆదర్శంగా బత్తుల..!



శతఘ్ని న్యూస్: రాజానగరం, ఆయనో ప్రజాప్రతినిధి. ఆయన కాన్వాయ్ గ్రామాల్లో వెళ్తోంది. ఇంతలో అకస్మాత్తుగా ఆయన కారు ఒక పాఠశాల ముందు ఆగిపోయింది. వెంటనే కారు దిగిన ఆయన పాఠశాల లోపలికి నడుచుకుంటూ వెళ్లి, అక్కడే కింద కూర్చుని మధ్యాహ్నం భోజనం తింటున్న చిన్నపిల్లల మధ్య కూర్చుండి పోయారు. ఒక చిన్నారి చేతిలోని ప్లేట్ ని తీసుకుని ఎక్కడా గర్వాన్ని, అధికార దర్పాన్ని ప్రదర్శించకుండా ఆ కంచంలోని పప్పు కలిపిన అన్నం తిన్నారు. ఒక ముద్ద తిని, మిగిలిన అన్నాన్ని చక్కగా పప్పుతో కలిపి పిల్లలకు తినిపించారు. చిన్నపిల్లాడిలా మారిపోయారు. చిన్నారులతో చక్కగా ముచ్చట్లు ఆడుతూ వారందరికీ భోజనాన్ని తినిపించారు. ప్రతిరోజు ఇదే విధమైన నాణ్యతతో భోజనాన్ని పెడుతున్నారా? అని ప్రధానోపాధ్యాయుని ఆరా తీశారు. ఆయన మరెవరో కాదు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం శాసనసభ్యుడిగా కూటమి తరపున జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన బత్తుల బలరామకృష్ణ. ఆయన ప్రజలతోపాటు. చిన్నపిల్లలతోనూ మమేకం అవుతున్న ఈ దృశ్యాలు ప్రతి ఒక్కరినీ సంభ్రమాశ్చర్యానికి గురిచేసాయి. మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలంటే చాలా ఇష్టం. ఆయనంటే చిన్నపిల్లలకు ఇష్టం. ఆయన ప్రధానమంత్రి కాగానే చిన్నారుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను రూపొందించారు. పంచవర్ష ప్రణాళికల్లో వాటిని పొందుపరిచారు. అందుకే ఆయనకు చాచా నెహ్రూ అని పేరు వచ్చింది. సరిగ్గా చాచా నెహ్రూని గుర్తు చేసేలా రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కూడా చిన్న పిల్లలతో చిన్నపిల్లాడిలా కలిసిపోవడం అందరిని ఆకట్టుకుంది. ఎక్కడ కల్మషం అనేది లేకుండా, తాను ఎమ్మెల్యేను అన్న అధికార గర్వం లేకుండా, నేల మీద కూర్చుని పిల్లలతో ఈ విధంగా చేయడం అందర్నీ సంతోషింప చేసింది. తమకు మంచి ఎమ్మెల్యే వచ్చారని స్థానిక ప్రజలు బహిరంగంగానే వ్యాఖ్యానించడం విశేషం.

## ఆటో డ్రైవర్ గా మారిన ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, ఇదేంటి ఎమ్మెల్యే ఏంటి.. ఆటోడ్రైవర్ గా మారడం ఏంటి అని ఆశ్చర్యపోవద్దు. ఏమీ లేదండి, లాల చెరువు స్పిన్నింగ్ మిల్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ ఆటో స్టాండ్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కొద్దిసేపు ఆటో డ్రైవర్ గా మారిపోయారు. ఏదో ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికి ఆటో ఎక్కలేదండి, ఆటో స్టాండ్ నుంచి హౌసింగ్ బోర్డ్ ప్రధాన ద్వారం వరకు విద్యార్థులను ఎక్కించుకుని మరి ఆటోను నడిపి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఒక ఎమ్మెల్యేగా ఉండి ఈ విధంగా ఆటో నడపడం పట్ల ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు, కష్టాలు అర్థం చేసుకునే ప్రజాప్రతినిధి బత్తుల బలరామకృష్ణ అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీలో ఒక మంత్రి కే రోజుకు 74 టికెట్లా..? - కిరణ్ రాయల్





శతఘ్ని న్యూస్: తిరుపతి, గత ఐదు సంవత్సరాలలో తిరుమల పూర్తిగా అవినీతిమయంలో కూరుకుపోయిందనే దానికి ఇది ఒక నిదర్శనం. గతంలో వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఒక రోజుకు దేవస్థానం కల్పించిన టికెట్ల లిస్టును పరిశీలించండి, ఎన్ని సేవలు. ఎన్ని విఐపి ప్రోటోకాల్ బ్రేక్ దర్శనాలు, ఇలాంటి దర్శనాలు సామాన్య భక్తులకు దక్కుతుందా, లేక ఓన్లీ వీఐపీలకే పరిమితం అవుతుందా..? ఒక పెద్దిరెడ్డికే రోజుకి ఇన్ని దర్శనాలు కల్పిస్తే. వారంలో మూడు రోజులు తిరుమలకు వస్తున్న జిల్లా మాజీ మంత్రులు రోజాకు, నారాయణ స్వామికి మరియు ఇతర మాజీ మంత్రులకు వైసిపి బడా బాబులకు ఎన్ని దర్శనాలు కల్పించి ఉండాలి.! తిరుమలను గత వైసిపి ప్రభుత్వం భ్రష్టు పట్టించింది, వారి స్వలాభం కోసం వ్యాపారంగా మార్చేసింది, వీరందరిపై చర్యలు తీసుకోవాలి, అదే విధంగా వీరికి సహకరించిన గత టిటిడి అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, కచ్చితంగా రానున్న రోజుల్లో టీటీడీ పవిత్రతను కాపాడుటకు తిరుమలను ప్రక్షాళన చేయుటకు జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని, తిరుమలలో మఠాలతో మొదలుపెడితే రోజుకొక అవినీతి బయటపడుతుంది. ఈ అవినీతి అక్రమాలన్నిటిని త్వరలోనే ప్రజల ముందు పెడతాం. కూటమి ప్రభుత్వంలో సామాన్య భక్తులకు, స్థానికులకు పెద్దపీట వేస్తాం అని శుక్రవారం తిరుమలలో తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ తెలియజేశారు.

## ఫ్రెండ్స్ ఆటో స్టాండ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





శతఘ్ని న్యూస్: రాజానగరం, లాలాచెరువు జాతీయ రహదారిపై స్పిన్నింగ్ మిల్ కాలనీ మున్సిపల్ పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆటో స్టాండ్ ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ నూలు బాబి, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె హుస్సేన్, సెక్రటరీ ఎం వెంకటేశ్వరరావు, ట్రెజరర్ ఆర్ కిరణ్ బత్తుల బలరామకృష్ణని శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే బలరామకృష్ణ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్ నుంచి జాతీయ రహదారిపై ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆటో నడిపారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో పాటు కూటమి నాయకులు దేశాల శ్రీను, గుల్లింకల లోవరాజు, కిమిడి శ్రీరామ్, బోయిడి వెంకటేష్, తోట రామకృష్ణ, గల్లా రంగ, యర్రంశెట్టి శ్రీను, యర్రంశెట్టి శివరామకృష్ణ, చప్పిడి బూరయ్య, వేగిశెట్టి రాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆటో స్టాండ్ నాయకులు కాదా ఈశ్వరావు, నూలు బాబి, ఎస్. కె. హుస్సేన్, ఎం. వెంకటేశ్వరావు, ఆర్. కిరణ్, రాయుడు శ్రీను, చీర్ల రవీంద్ర, బొర్ర వెంకటేశ్వరరావు, బొర్రా బాలు, మద్దుల వినోద్, మేఘం కిషోర్, సునీతమ్మ, దుర్గాప్రసాద్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


## సాగు నీటిని విడుదల చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి





శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర వద్ద తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ నుండి సాగు నీటిని విడుదల చేసిన గిరిజన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి. ఈ కార్యక్రమంలో పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, పాలకొండ మండల టిడిపి అధ్యక్షుడు గండి రామినాయుడు, టిడిపి వీరఘట్టం మండల అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, పాలకొండ పట్టన అధ్యక్షులు గంట సంతోష్, పాలకొండ నియోజకవర్గం రైతు సంఘం నాయకులు బుడతి అప్పల నాయుడు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
శనివారం, 29 జూన్ 2024




# విద్యా వ్యవస్థకు రోల్డ్ మోడల్ గా పెదతాడేపల్లి గురుకులం: ఎమ్మెల్యే బొలిశెట్టి








శతఘ్నిన్యూస్:తాడేపల్లిగూడెం,విద్యావ్యవస్థకు తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పెద్ద తాడేపల్లి గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాన్ని ఒక ఉద్యోగంగా కాకుండా మన బాధ్యతగా తీసుకొని విద్యార్థులను తీర్చిదిద్దిన తీరును బొలిశెట్టి ప్రశంసించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజారావు బృందం చేసిన కృషి వల్ల ఎన్నో గిన్నిస్ రికార్డులు సాధించడంతోపాటు దేశంలోనే అత్యున్నత స్కాట్లాండ్ బ్యాండ్ తయారుచేసి దేశం మొత్తం మన రాష్ట్రం వైపు తిరిగి చూసేలా చేశారని ప్రశంసించారు. ఇలాంటి పాఠశాలలను ఉపాధ్యాయులను మిగిలిన పాఠశాలల ఉపాధ్యాయుల ఆదర్శంగా తీసుకుని ఇదే విధంగా మిగిలిన పాఠశాలను తెచ్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిలో విశేష సేవలు అందిస్తున్న గురుకుల పాఠశాల బృందాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. 2017, 2022, 23, 24 సంవత్సరాల్లో గురుకుల విద్యార్థులకు పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 500 మార్కులు దాటిన విద్యార్థుల 30 మంది ఉండడం ఈ పాఠశాల పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇలాంటి పాఠశాలలను నాయకులు కూడా దత్తత తీసుకుని వారికి ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత మనపై ఉందని పోలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్గా ఉన్న సమయంలో కడకట్లలో తమకు ఇచ్చిన ప్రోత్సాహంతోనే విద్యార్థులను ఇలా తీర్చిదిద్దేందుకు అవకాశం లభించింది అన్నారు. ముందుగా పెద్ద తాడేపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ పోతుల అన్నవరం, మాజీ ఎంపీటీసీ పసుమర్తి చందుల ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ ఎస్ శర్మ, ఎంఈఓలు వి హనుమ, పిఎంకె జ్యోతి, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, నాయకులు పై బోయిన రఘు, పుల్లా బాబి, సజ్జ సుబ్రహ్మణ్యం, మద్దిపాటి ధర్మేంద్ర, సచివాలయం ఉద్యోగులు, ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల కనకదుర్గమ్మ అమ్మ వారి దర్శించుకున్న బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం 31వ వార్డు నందు తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీ బాల కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆలయనందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉమ్మడి నాయకులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్ ని కలిసిన కొండపి నియోజకవర్గం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి తమీమ్ అన్సారియాని శుక్రవారం జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు అయినబత్తిన రాజేష్, సింగరాయకొండ టౌన్ అధ్యక్షులు సయ్యద్ కాజా హుస్సేన్, సీనియర్ జర్నలిస్టు సంగు వసంతయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ ఆక్యుపంక్చర్ క్లినిక్ ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు డాక్టర్ కె.వి నారాయణచే జూన్ 28, 29, 30 న శుక్ర, శని, ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోర్రెల శ్రీధర్, జనసేన నాయకులు మద్దాల మణికుమార్, రౌతు సోమరాజు, గుండుమోగుల సురేష్, కేశవభట్ల విజయ్, రాకృతి కిరణ్, రౌతు సతీష్, నీరుకొండ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: కాకినాడ, స్థానిక కాకినాడ జి ఆర్ టి కన్వెన్షన్ హాల్లో సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ని జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీసత్యనారాయణ, పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు చినరాజప్ప, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమూడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ తుమ్మల బాబు, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ మరియు పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యాబోధన: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యాబోధన చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శుక్రవారం శ్రీ ని వా స రా వు తో ట లో ని రవీంద్రనాధ్ ఠాగూర్ కమిటీ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ఎమ్ఈఓ జ్యోతి కిరణ్మయి ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆళ్ళ హరి మాట్లాడుతూ విద్యకు కూటమి ప్రభుత్వం అత్యదిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడంలో, వసతుల కల్పనలో ఎక్కడా రాజీ ఉండకూడదన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని హరి విద్యార్థులను కోరారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన విద్య విద్యార్థులకు చేరువవుతుందన్నారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలను స్థానిక శాసనసభ్యులు గళ్లా మాధవి నేతృత్వంలో కల్పిస్తామని, బాగా చదువుకొని రికార్డు స్థాయిలో ఫలితాలు సాధిచాలని విద్యార్థులను కోరారు. విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందన్నారు. విద్యార్థుల చదువుపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ తగిన సూచనలు ఇస్తే విద్యార్థుల్లో నిగూఢమైన ప్రతిభ బయటకు వస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రైవేటు స్కూల్స్ కన్నా అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆళ్ళ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఠాగూర్ బాబు, కరస్పాండెంట్ గురణ యుగంధర్, డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దిన్, టీడీపీ నాయకులు సయ్యద్ చాంద్, సాయి, బాషా, ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, సాయి దేవ, ప్రమీలదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల వద్ద ఆందోళన చేపట్టిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం రూరల్ మండలం, నడిపూడి పంచాయతీ పరిధిలో బండారులంక ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలను చించివేసిన గుర్తుతెలియని వ్యక్తులు. చిరిగిన ఫ్లెక్సీల వద్ద ఆందోళన చేపట్టిన జనసేన నాయకులు, కార్యకర్తలు. దోషులను కఠినంగా శిక్షించాలంటూ జనసేన నాయకులు, కార్యకర్తలు ఆందోళన. సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టిన పోలీసులు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిండి రాజా, జనసేన డాక్టర్ సెల్ కార్యదర్శి నాగమనస, ఆకుల బుజ్జి, అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యువకుని అన్నరోగ్యంపై వెంటనే స్పందించిన మంత్రి నాదెండ్ల



శతఘ్ని న్యూస్: అమలాపురం, అల్లవరం మండలంలో ఒక యువకుడు అనారోగ్య కారణంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఆయనే స్వయంగా ఏలూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంటుతో చరవాణిలో మాట్లాడి అనారోగ్యానికి గురైన యువకులకు అవసరమైన చికిత్స అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంటుని మంత్రి ఆదేశించడం జరిగింది. ఈ విషయం చిందాడగరువు ఎంపిటిసి మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావుని మనోహర్ ఇలాంటి విషయాలు నా దృష్టికి తీసుకువచ్చినందుకు చాలా కృతజ్ఞతలు అని వెంకటేశ్వరరావుని అభినందించారు. ఇలాంటి విషయాలు ఇంకా ఏమన్నా ఉంటే నా దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా వెంకటేశ్వరరావుని కోరారు.

## మంత్రి వాసంశెట్టి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం, బాయిలర్లు & కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని అమలాపురం జనసేన నాయకులు అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, నిమ్మకాయల రాజేష్, రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి నాగమనస మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి జనసేన అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు పండు కార్మికుల సమస్యలు వివరించడం జరిగింది.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు నాయుడు జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: గుంటూరు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ కటింగ్ ను రాష్ట్ర మాజీ మంత్రి నక్కా అనందబాబు సమక్షంలో చేసారు. ఈ సందర్భంగా నక్కా అనందబాబు మాట్లాడుతూ గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల్లో పార్టీ కోరకు అహర్నిశలు శ్రమించి ఎన్నికల్లో పార్టీని మరియు శాసనసభ్యులను విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారని అయన అన్నారు. ఈ సందర్భంగా నక్కా అనందబాబు హరిబాబు నాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుచున్నానని అన్నారు. స్టేట్ ఆహ్వాన కమిటీ సభ్యులు హాసన్ బాషా, గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు గుంటూరు జిల్లా క్రిష్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు కారంగి అనీల్ కుమార్, 40 వ డివిజన్ నాయకులు పొన్నగంటి శ్రీనివాసరావు, తోట సాయిబాబా, పాలకాయల మహేష్, అములోతు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం: కొట్టె మల్లికార్జున



శతఘ్ని న్యూస్: భారతీయ జనతా పార్టీ కోసం, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి, జయంతి వారోత్సవాల్లో భాగంగా అమ్మకు వందనం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని దేశమంతా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఒకటే జెండా, ఒకటే రాజ్యాంగం మాత్రమే ఉండాలని అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో జమ్మూ కాశ్మీర్ విషయంలో విభేదించి వివాదాస్పదంగా మరణించిన బిజెపి పెద్దలు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను గుర్తు చేసుకుంటూ వర్ధంతి మొదలుకొని జయంతి వేడుకలు వరకు వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రములో బిజెపి కార్యకర్తగా యువ నాయకులుగా పాల్గొనడం జరిగింది. నీరు, చెట్టు, ప్రకృతి కూడా అమ్మ వంటిదే. తల్లి లాంటి ప్రకృతిని పూజించే ఆచారం, సంస్కృతి యొక్క లక్షణం హిందూ ధర్మం యొక్క గొప్పతనం. ప్రపంచంలో తల్లిని మించిన దైవం, ప్రకృతిని మించిన సంపద లేదు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడే తల్లి వలె ప్రకృతి కూడా మనల్ని సంరక్షిస్తుంది. వర్షాలు సకాలంలో పడటమే కాకుండా, వాతావరణ సమతౌల్యం పెరిగి, పర్యావరణం అభివృద్ధి చెందుతుంది. కుటుంబానికి అమ్మ ఎలానో ప్రకృతికి కూడా తల్లి లాంటివి మొక్కలు కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి వృక్షో రక్షతి రక్షితః అని పేర్కొన్నారు. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మార్పు కోసం ఎదురుచూడడం కంటే మనతోనే మార్పు మొదలు అయితే కొందరిలోనైనా మార్పు వస్తుంది అని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ, పెద్ద ఎత్తున యువతీ యువకులు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి ప్రకృతిని, పక్షులను, జంతువులను కాపాడే బాధ్యతను తీసుకోవాలని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
శనివారం, 29 జూన్ 2024

# ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తాం: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం, అవినీతికి పాల్పడిన ఏ రాజకీయ నాయకులని, అధికారులను వదిలే ప్రసక్తే లేదని నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం నర్సాపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన అవినీతి వల్లే వైసిపి నాయకుల్ని ప్రజలు పక్కన పెట్టారని అన్నారు. తమ ఎన్డీయే ప్రభుత్వంలో ప్రజలకు తాము జవాబుదారీగా పనిచేస్తామన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అవినీతి చేసిన ఏ ఒక్కరిని విడిచి పెట్టామన్నారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు నియోజకవర్గ జనసేన బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## స్వాగత విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నర్సాపురం పట్టణం రైల్వే బ్రిడ్జి, కుళాయి చెరువు దగ్గర స్వాగత విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కౌన్సిలర్లు అధికారులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అమ్ముకున్నట్టు తెలిస్తే కఠినమైన చర్యలు..!



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, సంగం మండలంలోని మక్తాపురం చాలా రోజుల నుండి అక్రమంగా ఇసుక దోచేస్తున్నారు అని ప్రజలు జనసేన నేతలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. దానిని సీరియస్ గా తీసుకొని ఎమ్మార్వో మరియు ఇతర రెవిన్యూ అధికారులు దీనికి పరిష్కారంగా జెసిబితో ట్రాక్టర్లు రాకుండా ఇసుక అక్రమాలు జరగకుండా చేసారు. దీనిని ఉల్లంఘించి ఎవరైనా ఇసుక అమ్ముకున్నట్టు లేదా తోలినట్టు తెలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపైన అధికారులు తీసుకున్న నిర్ణయానికి మక్తాపురం గ్రామస్తులు మరియు టిడిపి నేతలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎమ్మెల్యే బాలరాజు ఆకస్మిత తనిఖీ



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, జీలుగుమిల్లి మండలం పి.హెచ్.సి గవర్నమెంట్ హాస్పిటల్ లో పోలవరం ఎమ్మెల్యే బాలరాజు గురువారం రాత్రి సుమారు 8:45 గంటలకు ఆకస్మిత తనిఖీను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏజెన్సీ ప్రాంతం కావునా ఎక్కువ శ్రద్ధచూపాలని, ఏ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు ఫుల్ టైం వర్క్ చేయాలని డాక్టర్ గాయత్రికి సూచించారు.



## గిరిజన సాకార సంస్థ పౌర సరఫరాల గిడ్డంగులలో ఎమ్మెల్యే బాలరాజు ఆకస్మిత తనిఖీ



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, బుట్టాయిగూడెం మండలం, కన్నాపురంలో గల గిరిజన సాకార సంస్థ పౌర సరఫరాల గిడ్డంగులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.






# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024


## నిరుపేదకుటుంబాల పాలిట వరమే చంద్రన్న భీమా:



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు క్రొత్తగా ఏర్పడిన జనసేన-తెలుగుదేశం-బిజెపి ప్రభుత్వం చంద్రన్న భీమాను 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిన సందర్భంగా శుక్రవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన జిల్లాకార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ జనసేన-తెలుగుదేశం-బిజెపి ప్రభుత్వం ఏర్పడి పదిరోజులు కావస్తున్న తరుణంలో చంద్రన్న భీమాను ఐదులక్షల నుంచి పదిలక్షలు రూపాయలకు పెంచడం ఎంతో సంతోషకరమని పేదల పాలిట వరముగా భావించవచ్చనని, బడుగుబలహీనవర్గాలు, నిరుపేద కుటుంబాలలో ప్రధాన సంపాదనపరుడు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు గత వైసిపి ప్రభుత్వం కనీసం ఐదులక్షల రూపాయలు కూడా ఇవ్వని పరిస్థితుల్లో నేడు ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్గం చంద్రన్న భీమాను 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. గ్రామీణప్రాంతంలో వ్యవసాయరంగంలో పనిచేసే కూలీలు, భవన నిర్మాణరంగంలో పని చేసేవారు, పట్టణప్రాంతాల్లో పారిశ్రామికరంగంలో పనిచేస్తున్న పేద, బడుగు, బలహీనవర్గాల కోసం ఇటువంటి భీమా కార్యక్రమాన్ని పెట్టి ఆయా కుటుంబాలకు రాష్ట్రం ఏర్పడిన ఎన్.డి.ఏ ప్రభుత్వం భరోసానివ్వడం జరిగిందని ఇది పేదల ప్రభుత్వం తెలియజేయడానికి చంద్రన్నబీమా పథకమే ఒక నిదర్శనమని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీల కార్యకర్తలు ఎన్.డి.ఏ కూటమి తరపున చంద్రన్నబీమా పథకాన్ని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందేందుకు క్షేత్రస్థాయిలో తగు సహాయ సహకారాలు అందించాలని జ్యోతుల శ్రీనివాసు ఈ సందర్భంగా సభ ముఖంగా కొరారు.

## విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



శతఘ్ని న్యూస్: పెందుర్తి, వ్యవసాయ శాఖ అనకాపల్లి సబ్ డివిజన్ ఖరీఫ్ 2024 ప్రభుత్వ రాయితీ విత్తనాలను పంపిణీ సుక్రవారన్ సబ్బవరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విత్తనాల విస్తరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు రైతులకు ప్రభుత్వ రాయితీలో వచ్చిన విత్తనాలను అందజేసారు.



## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి సన్మానం చేసిన వరదయ్యపాలెం మండల కమిటీ

శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం, శుక్రవారం వరదయ్యపాలెం జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్, మండల కమిటీ సభ్యులు సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంని కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఇదే విధంగా అందరం కలిసి పనిచేయాలని ఈ ఎన్నికల సమయంలో కష్టపడ్డి పనిచేసిన ప్రతి యొక్క జనసైనికుల తగిన గుర్తింపు ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం, మండల ఉపఅధ్యక్షుడు దేవళ్ళ తులసి రామ్, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ వసంత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు, తడ పృధ్వి, పరుశురాం రమణ వినోద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజుకి వినతిపత్రం



శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, శుక్రవారం వారం నాడు ఇచ్చాపురం జనసేనపార్టీ కా రా ్య ల య ం లో ఇచ్చాపురం విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ లో పనిచేస్తున్న సభ్యులు అప్పటి టీడీపీ హయాంలో నెల రోజులు పని కల్పించేలా జీవో ఇవ్వడం జరిగిందని, మళ్ళీ వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ ఇచ్చిన జీవో చెల్లుబాటు కాదని మాకు ఇచ్చిన వేతనాల్లో కూడా వైసీపీ కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడి, పని దినాలు తగ్గించి మా కడుపు కొట్టారని ఇచ్చాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ దాసరి రాజుని మర్యాదపూర్వకంగా కలిసి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి మరియు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. అదే విధంగా ఇచ్చాపురం నియోజకవర్గ మాజీ వాలంటీర్లు కలిసి వైసీపీ ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి మమ్మల్ని రాజీనామా చేయించారు. మళ్ళీ తమను విధుల్లోకి తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.

## చిల్లపల్లి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసిన మంగళగిరి పట్టణ సి.ఐ



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని వారి నివాసంలో మంగళగిరి పట్టణ నూతన సి.ఐ డి.వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సిఐతో మంగళగిరి టౌన్ లో ఉన్న స్వర్ణకార మరియు చేనేత సమస్యలపై, నియోజవర్గంలో గంజాయి విక్రయాలను ఎలా అరికట్టాలి, మంగళగిరి పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన ట్రాఫిక్ సమస్యలపై అలాగే ఆడపిల్లల భద్రతకు రక్షణగా నిలవాలి అని, జనసేన పార్టీ అధ్యక్షులు & ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి పట్టణ పరిధిలో ఉంది అని కార్యాలయం భద్రత మరింత ప్రతిష్టంగా కల్పించాలని, మంత్రివర్యులు మంగళగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకున్న నియోజకవర్గం ఇది అని, వివిధ అంశాలపై చర్చించి మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై సీఐ దృష్టి పెట్టాలని, అలాగే టౌన్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024









## మా నారాయణ సారు దేవుడయ్యా...!

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ బర్మాశాల గుంట నందు జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ఏర్పాటు చేసిన తాత్కాలిక నివాసాల వద్ద పరామర్శిస్తూ జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్ సందర్శించారు. ఈ బాధితులు మాట్లాడుతూ మా నారాయణ సార్ దేవుడయ్యా ప్రమాదంలో రోడ్డును పడ్డ మమ్మల్ని అన్ని విధాల ఆదుకున్నాడని అన్నరు. తక్షణ సాయం కింద సొంతనిధులు ₹15000, ఎమ్మార్వో ద్వారా 8000 మొత్తం మీద 1,38,000 ఒక్కొక్క కుటుంబానికి ఇచ్చి రెండవ రోజుకి తాత్కాలిక ఇల్లులు నివాసం ఏర్పరిచి మౌలిక వస్తువులు సమకూర్చారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు అన్ని విధాల క్షేమంగా ఉంటారని ధైర్యం ఇచ్చారు. ప్రమాదంలో కాలిపోయిన ఆధార్ కార్డులు రేషన్ కార్డులు పెన్షన్ కార్డులు అన్నీ మాకు ఏర్పాటు చేసి ఇస్తున్నారు. గాయాలైన వారిని సొంత హాస్పిటల్ లోనే ఉచితంగా ట్రీట్మెంట్ ఇచ్చి ఆదుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఈ గడిచిన 5 సంవత్సరాలలో తక్షణ సాయం అందింది లేదు. ప్రమాదం జరిగిన గంటలోపే తక్షణ సాయం కింద నారాయణ డబ్బు పంపడం ఎమ్మార్వో వాళ్ళు ఎమ్మార్వో వారు అక్కడికి వెళ్లి అందించడం మొత్తం మీద బాధితులను ఒక్కో కుటుంబాలకి 138000 సహాయం చేయడం నిజంగా ఈ ప్రభుత్వం వల్లే సాధ్యమైంది. తాత్కాలికంగా తక్షణమే ఉపయోగపడేటట్లు మౌలిక వసతులు ఏర్పాటు చేసి టిడ్కో ఇళ్ల నివాసం ఏర్పాటు చేయడం జరిగింది. సరైన నాయకుడిని ఎన్నుకుంటే జరిగే కలిగే క్షేమం ఇలాగే ఉంటుందని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బిజీగా ఉన్నప్పటికీ సాయంత్రం వీరికి ధైర్యం ఇచ్చి తిరిగి అసెంబ్లీకి వెళ్ళిన నారాయణ అభినందనీయులు. వీలైనంత త్వరగా వారికి ఇండిపెండెంట్ హౌస్ లు ఏర్పాటు చేశారు చేస్తామని తెలిపారు. బాధితులను కాపాడుతున్న సిటీ ఎమ్మెల్యేకి మరియు ఎన్డీఏ కూటమి నాయకులకు అందరికీ అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తలు కూడా వీరికి ఉన్నంతలో నిత్యవసరాలు పంచి వారి గొప్ప మనసును చాటుకున్నారు. మరణించిన వికలాంగ మహిళ కుటుంబ సభ్యులకు కూడా నష్ట పరిహారం అందజేశారు. ఏ సహాయసహకారాలు అవసరమైన దయచేసి ఫోన్ చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, డివిజన్ నాయకులు సుల్తాన్ బాషా, షాజహాన్, హరి, హేమచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి మరియు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: విజయవాడలో కీ.శే రామోజీరావు సంస్మరణ సభ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ని మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.




## కఠిన చర్యలు తీసుకోవాలి

శతఘ్ని న్యూస్: కదిరి, భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ జనసేన పార్టీ నాయకులు, తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆర్ట్ డైరెక్టర్/ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేష్ తనకల్ళ్ళు మండలం వేపలపల్లి గ్రామంలో తన తోట వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇది సహించని గుర్తు తెలియని కొద్ది మంది వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఇలా ఫ్లెక్సీలు చించి తమ ఓటమి అసహనాన్ని ప్రదర్శించారు. ఇది మంచి పద్ధతి కాదు రాజకీయాలు హుందాగా ఉండాలి తప్ప ఇలా దిగజారుడు చర్యలకు పాల్పడటం మంచిది కాదు. ఇలా అహంకార పూరితంగా వ్యవహరించారు కాబట్టే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని 11 స్థానాలకే పరిమితం చేసారు అని గుర్తు పెట్టుకోండని ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామని జనసేన పార్టీ కదిరి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల తెలిపారు.

## రామాపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం





శతఘ్ని న్యూస్: అవుకు మండలం, రామాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి అవుకు మండల జనసేన పార్టీ నాయకులు అజిత్ రెడ్డి, జనార్దన్ యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అవుకు పట్టణం నుండి భారీగా జనసైనికులు రామాపురం గ్రామానికి ర్యాలీగా తరలివెళ్ళి ఎక్కడైతే పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అదే ప్రాంతంలో రామాపురం గ్రామ జనసైనికులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఫకీర్ రెడ్డిని కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా జనసేన పార్టీ తరఫున కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అజిత్ రెడ్డి, మరియు జనార్దన్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి పార్టీ అహంకార పూరిత చర్యల వల్లే ఈరోజు ఆ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైందని ప్రజలకు మంచి పాలన అందించడం వదిలేసి ప్రతిపక్షాలపై వ్యక్తిగతంగా దూషణలు దాడులకు దిగినందుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని, ఇకనైనా ఆ పార్టీ నాయకులు తీర్పు మార్చుకుంటే మన గడ ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తారని మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అగ్రగామిగా నిరుపేందుకు కృషి చేస్తారని అని అన్నారు. ఈ కార్యక్రమానికి కొలిమిగుండ్ల మండల నాయకులు పెద్దయ, పృధ్వి, మరియు, శంకరుడు, ఏవి ప్రసాద్, ఎం సి రామ్, అల్లు చిన్న, మనోజ్, మహేశ్వర్ రెడ్డి, సుధీర్, సుజీన్ (శివ కృష్ణ టిడిపి) తదితరులు పాల్గొన్నారు.

## కాకికాడ ఎంపి, ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన అమలాపురం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: కాకినాడ, లోక్ సభ సభ్యుడిగా ఎన్నికైన తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీని మర్యాదపూర్వకంగా కలిసిన అమలాపురం జనసేన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ సతీష్, అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి నాగమనస, జనసేన నాయకులు కంకిపాటి గోపి, వాకపల్లి వెంకటేశ్వరరావు, నల్లా వెంకటేశ్వరరావు, కడియం సందీప్, నల్లా సత్యనారాయణ మూర్తి, నిమ్మకాయల రాజేష్, సరస్వతి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024





## నూతన కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లాకు నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్శాలువ కప్పి, ద్రాక్ష మొక్కను బహుమతిగా ఇవ్వడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు నూతనంగా నియమితులైన సందర్భంగా అభినందనలు తెలిపిన జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ & అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య మరియు జనసేన నాయకులు. అనంతరం పలు అంశాలపై గంగులయ్య కలెక్టరుతో చర్చించడం జరిగింది. 1. జీవో నెంబర్ 3 గిరిజన ప్రాంతానికి చాలా ప్రధానమైనది. ఈ ప్రభుత్వ పరమైన రిక్రూట్మెంట్ జరిగే దాంట్లో జీవో 3 అమలు కాకపోవడంతో, గిరిజన నిరుద్యోగ యువత నష్టపోతున్నారు. కాబట్టి ప్రభుత్వ పరంగా తీసేటట్టు ఉద్యోగాల విషయంలో చాలా జాగ్రత్తగా ఆలోచన చేసి, గిరిజనుల భవిష్యత్తును చూసేది ఐటీడీఏ కాబట్టి, ఐటీడీఏ ద్వారా, మరియు ప్రభుత్వ పరంగా గిరిజన ప్రాంతంలో జరిగేటువంటి రిక్రూట్మెంట్ లో గిరిజన నిరుద్యోగ యువతకే అందేటట్టు ఆలోచన చెయ్యాలనీ,తగిన చర్యలు తీసుకోగలరని, 2. గిరిజన ప్రాంతంలో వర్షాకాలంలో అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతుంది కాబట్టి ముందస్తు చర్యలు తీసుకుంటే, టైఫాయిడ్, మలేరియా, అంటు వ్యాధులు లాంటి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని గిరిజనుల యొక్క ఆరోగ్యాలని కాపాడడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, 3.గిరిజన ప్రాంతంలో, భూశా భూ వివాదాలు అధికంగా జరుగుతున్న సందర్భంలో రెవెన్యూ పరమైన అనేక అంశాలపై నిర్దిష్టమైన విధానాలు అవలంబించాలని,నిజమైన లబ్ధి దారులకే న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, 4. గిరిజన గురుకురాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారికి న్యాయం జరిగే విధంగా తగిన ఆలోచన చెయ్యాలని కోరడం జరిగింది...వాళ్ళ జీవన భృతికి నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని, 5. ఏకలవ్య పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారికి రెన్యూవల్ చేయటకు సహకరించి ఆ సిబ్బందికి ఆదు కోవలసినదిగా కోరుచున్నామని, ఈ విద్య సంవత్సరంలో గిరిజన విద్యార్దిని విద్యార్దులకు విద్యను అభ్యసించడానికి అంతరాయం లేకుండా అందరికి స్కూల్ లో సీటు సదుపాయం కల్పించాలని కోరడం జరిగింది. ఇలా ఆనేక అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్ళగా సమస్యల పరిష్కారానికి చాలా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ& అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, గౌ. అధ్యక్షులు టీ.వి రమణ, కార్యనిర్వహణ సభ్యులు తాంగుల రమేష్, కాకినాడ రూరల్ ఐటీ టీమ్ కో–ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్,పాడేరు మండల నాయకులు ముదిలి సుబ్బారావు కుంచె ప్రసాద్, సుర్ల సుమన్, పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్, భద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపముఖ్యమంత్రి కొండగట్టు ఆంజనేయ స్వామి పర్యటన ఏర్పాట్లు

శతఘ్ని న్యూస్: శనివారం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనార్థం మరియు పూజ కార్యక్రమం. కావున ముందుగా ఆలయ ఈవోని కలిసి ఏర్పాట్లు గురించి తెలుసుకొని ఆలయ పర్యవేక్షణ చేసిన తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, మహేందర్ రెడ్డి, శంకర్ గౌడ్, రాధారం రాజలింగం, దామోదర్ రెడ్డి మరియు జనసేన నాయకులు.

## తిరుమలకు పాదయాత్రగా టిడిపి యువత



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, మండల కేంద్రమైన మనుబోలు అంబేద్కర్ నగర్ నుండి తిరుమలకు పాదయాత్రగా టిడిపి యువత శుక్రవారం బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో మొక్కుబడి చేసుకొని శుక్రవారం సుమారు 15 మంది పాదయాత్రగా తిరుమలకు బయలుదేరి వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడి సుపరిపాలన అందించే చంద్రబాబుకు అధికారం కట్టబెట్టారని అన్నారు. తిరుమలకు పాదయాత్రగా బయలుదేరుతున్న యువతకు ఆ దేవుడు దర్శనం ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు గమనించి అత్యధిక స్థానాలతో గెలిపించారని అన్నారు. ఉద్యోగస్తులు వ్యాపారస్తులు చిన్న సన్నకారు రైతులు గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తిరుమలేశుని దయవల్ల రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భరోసా వ్యక్తం చేశారు. అంతేకాకుండా మొక్కుబడి నిమిత్తం సాగుతున్న పాదయాత్ర సజావుగా సాగాలని ఆ దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాలరామిరెడ్డి, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్, దండు శేఖర్ రెడ్డి, పచ్చిపాల చంద్రశేఖర్ రెడ్డి, కలికిరమేష్ రెడ్డి,సుధీర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, హరి, పుట్ట మస్తాన్, సురేష్, పునోద్, మహిళలు పాదయాత్రగా బయలుదేరి వెళ్లిన యువకుల తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కడియపులంక గ్రామపంచాయతీ సచివాలయం ప్రారంభోత్సవం



శతఘ్ని న్యూస్: తెలుగుదేశం–జనసేన–బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారి తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్, కడియం మండలం కడియపులంక గ్రామపంచాయతీ సచివాలయం ప్రారంభోత్సవం జరిగింది. కడియపులంక గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ పాఠంశెట్టి రాంజీ, వార్డ్ మెంబర్లు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సచివాలయ ప్రారంభోత్సవం జరిగింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలతో పాటు, బిజెపి నాయకుల కోరిక మేరకు ప్రధానమంత్రి మోడీ, స్థానికుల కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుచ్చియ్య చౌదరి ఫోటోను పెట్టడం జరిగింది. కారణం గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ఎవరో కూడా తెలియని కారణం చేత స్థానికులు కోరిక మేరకు ఇలా చేయడం జరిగింది.

## వారాహి పూజలో పాల్గొన్న కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్.




శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ మంగళగిరి పార్టీ కార్యాలయంలో వారాహి మాత దీక్షలో ఉన్న పవన్ కళ్యాణ్ ప్రాతఃకాల పూజలో కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ కూడా పాల్గొని అమ్మవారికి దణ్ణం పెట్టుకొని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. తదనంతరం పవన్ కళ్యాణ్ ని కలిసి కావలిలో జరుతున్న రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుకొని కొన్ని సూచనలు చేశారు. మళ్ళీ త్వరలో పర్సనల్ గా కలుద్దాము అని, వారు మంత్రిగా ఉన్న శాఖల గురించి నియోజకవర్గములో జనసేన పార్టీ తరుపున రాబోయే రోజులలో చేయవలసిన కార్యక్రమంలో గురించి ఇంకో నెలలోపు కార్యాచరణ తెలుపుతాము అని తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024


## పౌరసరఫరాల వ్యవస్థపై అంకితభావంతో పనిచేయండి- మంత్రి నాదెండ్ల మనోహర్



శతఘ్ని న్యూస్: కాకినాడ, ధాన్యం కొనుగోలు వ్యవస్థపై రైతుల్లోను, పౌర సరఫరాల వ్యవస్థపై పేదల్లోను మరల భరోసా, నమ్మకాలను నింపేందుకు సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో జరిపిన తమ పర్యటనలో భాగంగా రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పౌర సరఫరాలు, అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలౌతున్న కార్యక్రమాలను సమీక్షించి, ఆదేశాలు జారీ చేశారు. మంత్రితో పాటు రాష్ట్ర పౌర సరఫరాల కార్పోరేషన్ వైస్ చైర్మన్ జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తొలుత చేపట్టిన పౌర సరఫరాల శాఖ సమీక్షలో గత ఖరీఫ్ సీజన్ లో నిర్వహించిన ధాన్యం సేకరణ, రబీలో సేకరణ ప్రగతిని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో గత సీజనులో నమోదైన ఈ క్రాప్ బుకింగ్ శాతం, ధాన్యం సేకరణలో ఆర్బికేల వద్ద, మిల్లుల వద్ద రైతులు ఎదుర్కొన్న సమస్యల వివరాలను మంత్రి అధికారులను అడిగారు. ఆర్బికేల వద్ద గుర్తించిన తేమ శాతం కంటే మిల్లర్ల వద్ద తేమ శాతం ఎక్కవ రీడింగ్ రావడం వల్ల అదనంగా ధాన్యం ఇవ్వవలసి వచ్చి నష్టపోయామని, నాణ్యత లేని, కన్నాలు పడిన గోనె సంచులు సరఫరా చేసారని పలు చోట్ల రైతులు తెలిపినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. తేమ నిర్ధారణలో మోసపోయిన రైతుల నుండి ఫిర్యాదులు సేకరించాలని మంత్రి అధికారులను ఆదేశించి, రైతులను మోసగించిన మిల్లర్లపై చర్య గొంటామని తెలియజేశారు.రైతులకు నాణ్యమైన గోనె సంచులతో పాటు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్ లు సరఫరా చేస్తామని, రైతుల అవసరాలపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఉపయోగించుకునేందుకు ధాన్యం కళ్లాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు వరికి బదులు లాభదాయకమైన వాణిజ్య పంటలు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే పౌర సరఫరా వ్యవస్థ ద్వారా ఆరోగ్యదాయకమైన మిల్లెట్ ధాన్యాలను పంపిణీ చేసేందుకు యోచిస్తున్నామని, ఈ అవసరాల కనుగుణంగా రైతులలో అధిక ఆదాయాన్నిచ్చే చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని కోరారు.సిసిఆర్సి కార్డుల జారీ అంశంపై సమీక్షిస్తూ 2019 నాటికి జిల్లాలో కౌలు రైతుల శాతం 79 శాతంగా ఉండగా, ప్రస్తుతం ఇది గణనీయంగా తగ్గిపోవడం పడిపోవడం పట్ల మంత్రి విస్మయాన్ని, అనుమానాలనూ వ్యక్తం చేశారు.వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర వహిస్తున్నది కౌలు రైతులేనని, వారి సంక్షేమం కోసం చట్టాల్లో అవసరమైన మార్పులను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. సమీక్షలో ప్రజాపంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు అంశాల్లో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వలోపం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. పిడిఎస్ ద్వారా గోధమ పిండి కొరకు కార్డుదారుల నుండి డిమాండు ఉన్నప్పటికీ, ఏప్రియల్ నెల నుండి అవసరమైన సరఫరా కోసం పౌర సరఫరా అధికారులు ఇండెంట్ చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వెలిబుచ్చారు. సిఎస్ డిటిలు పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన నాణ్యమైన బియ్యా సక్రమంగా వినియోగిస్తున్నదీ లేనిదీ తప్పని సరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు.పిడిఎస్ సరుకులను రవాణా చేసే వాహనాలపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ తరలింపులను అరికట్టాలని ఆదేశించారు.జిల్లాలో కొత్త రేషన్ కార్డులు,కార్డుల విభజన కోసం ప్రజల నుండి అందిన ధరఖాస్తుల వివరాలను సమర్పించాలని, తీర ప్రాంతాలల్లోని మత్స్యకార కాలనీలలో నివసిస్తున్న కుటుంబాలకు అదనపు సరఫరాలు అందించేందుకు వీలుగా వినూత్న విధానాన్ని ప్రతిపాదించాలని కోరారు. పంపిణీ ప్రక్రియ నుండి వైదొలగిన యండియు ఆపరేటర్ల నుండి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆర్డిఓలను ఆదేశించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా రాష్ట్రంలోని 251 ఎంఎల్ఎస్ పాయింట్లలో తనిఖీలు నిర్వహించగా,189 పాయింట్లలో నిల్వల వ్యత్యాసాలు కనుగొనడం జరిగిందని, అక్రమాలకు పాల్పడిన సప్లయిర్స్ పై కేసులు పెట్టి బ్లాక్ లిస్ట్ చేసామని మంత్రి తెలిపారు.కాకినాడ పోర్టు కేంద్రంగా బియ్యం మాఫియా వ్యవస్థీకృతమైందని, చిత్తూరు నుండి కాకినాడ వరకూ పేదల పొట్టగొట్టి దోచిన బియ్యాని పోర్టు ద్వారా ఎగుమతి చేసి కోట్లాది రూపాయాలు ఆర్జించారని,అక్రమార్కులను విడిచిపెట్టేది లేదన్నారు. అధికారులు పారదర్శకంగా, నిజాయితీగా పనిచేయాలని, దోపిడీదారులకు సహకరించే వారిని ఉపేక్షించమన్నారు. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ పేర 36,300 కోట్ల రూపాయల భారీ అప్పులు చేసిందని, రైతులకు మాత్రం 1600 కోట్ల బకాయిపెట్టి వెళ్లిందన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలను తమ ప్రభుత్వం ఈ దోపిడీ వ్యవస్థల నుండి రక్షించి అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రభుత్వం పట్ల ప్రజల ఆకాంక్షలను వమ్మకానీయమని మంత్రి మనోహర్ తెలియజేసారు. సమావేశంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్బికేలలో చేరి అక్రమ ధాన్యం కొనుగోళ్లతో రైతులను మోసం చేసి దోచుకున్న ప్రయివేట్ వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరారు. కాలువల ద్వారా పొలలాకు సక్రమంగా నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాల్వ పూడికలను చేపట్టాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ విజ్ఞప్తి చేసారు.గత 5 సంవత్సరాలుగా పౌరసరఫరా వ్యవస్థపై ఎటువంటి సమీక్ష లేక అక్రమాల పుట్టగా మారిందని, కష్టాలతో కునారిల్లిన రైతుల గోడు వినేనాధుడే కరువైయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ సమీక్షలో మంత్రి సూచించిన అంశాలను ఆయా శాఖల సమన్వయంతో అమలు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డా.కె.తిప్పేనాయక్, ఆర్డిఓలు ఇ.కిషోర్, జె.సీతారామరావు, వ్యవసాయ శాఖ జెడి విజయ్ కుమార్, పౌర సరఫరాల అధికారి ఎం.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## డీజీపీ ద్వారక తిరుములరావుని మర్యాదపూర్వకంగా కలిసిన చిల్లపల్లి

శతఘ్ని న్యూస్: ఆంధ్ర రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుములరావుని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.టి.ఎం.సి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, దుగ్గిరాల మండలం అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఎం.టి.ఎం.సి ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, ఎం.టి.ఎం.సి కార్యదర్శి తిరుమలశెట్టి మురళీకృష్ణ, తాడేపల్లి మండలం యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 29 జూన్ 2024







## పక్షపాతం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం: ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రకటించారు. తనకు ఓటు వేసినా వేయకపోయినా ప్రజలంతా ఒక్కటే అన్నారు. ప్రజలే దేవుళ్ళుగా ఒక నాయకుడిలా కాకుండా సేవకుడిగా ప్రతీ ఒక్కరికి సేవ చేస్తానని స్పష్టం చేశారు.. శుక్రవారం సచివాలయాల సందర్శన కార్యక్రమాన్ని నామవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు విన్నవించారు..ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు..

నామవరంలో జరిగిన సచివాలయ సందర్శన కార్యక్రమం

తమకు ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ వేయించాలని కోరారు. అలాగే ఆర్ & బి రోడ్లను, డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంచినీరు సరిగ్గా లేకపోతే కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉందని, కాబట్టి రక్షిత మంచినీటిని ప్రజలందరికీ సరఫరా చేసే విధంగా ఆర్ డబ్ల్యు యస్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని బత్తుల బలరామకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే బత్తులను కలిసిన దివ్యాంగుల హక్కుల సాధన సమితి సభ్యులు

శతఘ్ని న్యూస్: రాజానగరం, పుణ్యక్షేత్రం గ్రామంలో దివ్యాంగుల హక్కుల సాధన సమితి సభ్యులు పుణ్యక్షేత్రం గ్రామంలో దివ్యాంగులు అధికంగా ఉన్నారని సమస్యల అవగాహన కొరకు ఏదైనా సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా హక్కుల సాధన సమితి అధ్యక్షుడు అంకం గంగరాజు, ఉమా మహేశ్వరీ పాల్గొన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుక్రవారం చేపట్టిన సచివాలయాల సందర్శన కార్యక్రమం ఆద్యంతం ప్రజా సమస్యలను లోతుగా అధ్యయనం చేసే దిశగా ముందుకు సాగింది. సంపత్ నగరం గ్రామంలో వికలాంగురాలైన మహిళను పలకరించి వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అలాగే మార్గ మధ్యలో జి.యర్రంపాలెం, కొత్త తుంగపాడు గ్రామాల మధ్య పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కలిశారు. వ్యవసాయానికి సంబంధించి వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి పూర్తిగా అండగా ఉంది వ్యవసాయాన్ని పండగ చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆ తర్వాత పాత తుంగపాడు గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న స్కూల్ విద్యార్థిని లతో, మహిళలతో ఎమ్మెల్యే బత్తుల మాట్లాడారు. తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేసి సమస్యలు తెలుసుకున్నారు. ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



## పారిశుధ్య కార్మికుల సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే బత్తుల



★ 90 ఏళ్ళ పారిశుధ్య కార్మికుడు పల్లేటి కృపారావు సేవలు ప్రసంశనీయం

శతఘ్ని న్యూస్: రాజానగరం, ప్రజలందరికీ ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి నిత్యం తమ ఆరోగ్యాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యత అని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కొండగుంటూరు గ్రామంలో సచివాలయం సమీపంలోని డంపింగ్ యార్డ్ ను సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల. పారిశుధ్య కార్మికులను హత్తుకుని వారి సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికులే లేకపోతే ప్రభుత్వాలు, పాలకులు ప్రజలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించలేరన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులకు పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 90 ఏళ్ళ వయసులో కూడా పారిశుధ్య కార్మికుడిగా ప్రజలకు సేవలందిస్తున్న పల్లేటి కృపారావును ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభినందించారు.

## సంపత్ నగరంలో అంగన్వాడీ కేంద్ర ఆకస్మిక తనిఖీ



శతఘ్ని న్యూస్: రాజానగరం, సచివాలయ సందర్శన కార్యక్రమంలో భాగంగా సంపత్ నగరంలో బత్తుల బలరామకృష్ణ ఆ ప్రాంతంలోని అంగన్వాడీ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సదుపాయాల గురించి ఆయాను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని రాజీ పడకుండా అందించాలని సూచించారు. కొంతసేపు పిల్లలతో ఎమ్మెల్యే బత్తుల గడిపారు.